BHARATH SAMACHAR DIGITAL

11, ఏప్రిల్ 2026, శనివారం భారత్ సమాచార్

అరైవ్ అలైవ్ వీక్‌ను విజయవంతం చేయండి: ఎస్పీ



భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ నెల 13 నుంచి 18 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న ‘అరైవ్ అలైవ్ వీక్’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు కారణమయ్యే రోడ్లపై గుంతలు పూడ్చడం, పాదలు తొలగించడం వంటి పనులతో పాటు బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.

ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు, డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక ప్రతిజ్ఞా కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే ‘గోల్డెన్ అవర్’ ప్రాముఖ్యతపై వాలంటీర్లకు శిక్షణ ఇస్తామని, ప్రజలందరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు.

© 2026 Bharath Samachar